# నలుగురు స్నేహితులు

అనగనగా నలుగురు స్నేహితులు కలిసి స్నేహంగా ఉండేవారు. వారిలో ముగ్గురు స్నేహితులు చాలా విద్యలను నేర్చుకున్నారు. కానీ నాల్గవ స్నేహితుడు సాధారణమైన జీవితాన్ని గడిపేవాడు.

ఒకరోజు వారు అడవికి వెళ్లారు.అక్కడ చనిపోయిన జంతు కాళేభరాన్ని చూశారు. వారిలో ముగ్గురు స్నేహితులు, తమకు తెలిసిన విద్యతో  దానికి ప్రాణం పోయాలని అనుకున్నారు. కానీ నాల్గవ స్నేహితుడు వద్దని చెప్పాడు.వారు ఆ నాల్గవ మిత్రుని మాటలను పెడచెవిన పెట్టారు.

మొదటి మిత్రుడు ఆ జంతు కాళేభరం యొక్క బొక్కలను ఒకచోట చేర్చాడు. రెండవ మిత్రుడు వాటికి పెద్ద సింహం శరీరమును జత చేశాడు. మూడవ మిత్రుడు దానికి ప్రాణం పోయసాగారు.కానీ ఆ నాల్గవ మిత్రుడు అక్కడ నుండి దూరంగా వెళ్లి ఒక చెట్టుపైకి ఎక్కాడు.

వెంటనే ఆ సింహానికి ప్రాణం వచ్చి,అక్కడ ఉన్న ముగ్గురు మిత్రులను చంపింది.చెట్టు మీద ఉన్న మిత్రుడికి ఏమియూ కాలేదు.

**కథలోని నీతి:-**

జ్ఞానం అవసరమే కానీ విచక్షణ లేని జ్ఞానం అనవసరం.

www.msbadi.com

LIVEWORKSHEETS